

శ్రీ సోమరాజుగారికి—

ఇంకా తెల్లవారలేదు. పక్కగదిలో ఊతుపటిక కనిపించే సాధనాలంతేదుగానీ, ఆ దిక్కున ఇంకా వెలుగు రేఖలు తోచలేదనే చెప్పవచ్చును. వాతావరణం పహారా కాసిన స్థితిలోని విద్యుద్దీపాలు విశ్రాంతి కోరుతున్నట్టు మసకగా వెలుగుతున్నై. ఉత్తర దిక్కులో ప్రతిబింబించిన నాటి ఆటూ ఇటూ ఆక్రమంగా కదులుతోంది. ఉదాసీనంగా ఉన్నట్లు యూష్మ చూస్తోంది ఆకాశంలోని ఒకే ఒక నక్షత్రం.

శాస్త్రి కళ్ళు విప్పాడు. అతడికి పూర్తిగా మెలకువ రాలేదు. అయినా తనకి ఏ కారణంవల్లనో నిద్రా భంగమయిందని మాత్రం తెలుసుకున్నాడు. చెవులు రిక్కించి విన్నాడు. ఆ ధ్వని మళ్ళీ వినబడింది. ప్రాణాల గదివేపునుంచి స్పష్టంగా తోచింది. 'కుక్క ఊళాయిస్తోందేమో బహుశ' అనుకున్నాడు. కానీ జాగ్రత్తగా ఆ అరుపును మళ్ళీ విన్నాక అది సాధారణ కుక్క అరుపు అనిపించలేదు. నిద్రమత్తులోనే ఇదొక నక్క అయివుంటుందని అనుకున్నాడు. "కాలేజీ హాస్టల్లోకి నక్క ఎలా వస్తుంది?" అనే అనుమానం అతడికి కలగలేదు. నిద్రావస్థలో ప్రశ్నలు తలెత్తవు. విశ్వాసంతో వాక్యాంశాన్ని పరిశీలించాడు.

"ఊళతిందా? ఇక్కడ సేపే అయిందేమిట్రా" అని ప్రశ్నించాడు శాస్త్రి ఆందోళనని వ్యక్తపరుస్తూ.

"బాగుంది మర్యాద. ఉదయాన్నే ఐదింటికి లేచి, పైగా పరామర్శిస్తున్నావా?" అన్నాడు కోపంగా మల్లికార్జునరావు.

"కాదురా! మాంచి నిద్రపట్టి మెలకువ వచ్చి... అటునుంచి ఏదో అరుస్తున్నట్టు వినిపించి... ఇక్కడ వున్నావని వచ్చాను' అన్నాడు శాస్త్రి... తలు విపరీతిస్తే స్వరంలో... ఉద్రేకంతో.

మల్లికార్జునరావు స్వప్నమేదో చెప్పుకుంటూ కుర్చీలో కూర్చొని అద్దంలో తనను పరీక్షించుకుంటూ వారంభించాడు. "మంచి పని చేశావులే" అన్నాడు మిత్రుడికి వివరణకి బదులుగా.

"నాకు ఇంతకుముందంతా ఉదయాన్నే లేచి... గెడ్డం, వరకు చేయడం ఇలాటి పనులు చేస్తూ... నాటినుంచి ఇప్పుడు అర్ధరాత్రి చెప్తున్నా మేమో... ప్రొద్దుటే!" అనదగాడు శాస్త్రి. మల్లికార్జునరావు అద్దంలోంచి మొహం తిప్పి కోపంగా చూసి... విసుగ్గా చూశాడు.

శాస్త్రి తనలో అనుకున్నాడు "పోని..."

# మృత్యుకౌగిలి

## మల్లికార్జునరావు

ఇప్పుడు నూలుదిండి వస్తున్నట్టు వినిపించింది. వినుతంగా ఫీత్కారంచేసి క్రమంగా బలంగొద్ది విరిగే శాడు. క్రమ ఆ బంటువుకి తగినట్టు దాళాలగా ఇప్పుడుకూడా వినిపించింది. క్షణంలో పాట కూడా ఆగిపోయింది. "పంచాశ్వరా, వెధవాయ్!" అనేసింది ఆ నక్క.

ఇదొకవేళ "పంచతంత్ర"పు అయివుంటే, "ఎవరా వెధవాయ్? ఏమా కథ?" అని శాస్త్రి ఆ నక్కని ప్రశ్నించివుండేవాడు. ఆ నక్క కూడా ఏదో పిట్ట కథను బదాబుగా చెప్పి వుండేది. కానీ అట్టుండలా జరగలేదు. వల్లని సైలెన్ పొర లాగ శాస్త్రిని కప్పేసిన నిద్ర మైకం అనే మేలి ముసుగు క్రిందికి జారిపోయింది. ప్రాగుబోతుకి మత్తు దిగిపోయినట్టు అతడి మనసులో ఒక్కసారిగా జ్ఞాన జ్యోతి వెలిగింది. నక్కలు కాలేజీ హాస్టల్లోకి రావడం సంభవమేమోగానీ, అవి మనుష్యుల్లాగ మాట్లాడ్డం అసంభవమని గ్రహించాడు. పైగా బిలాలిని పోల్చుకున్నాడు కూడా. "మల్లిక్?" అని ప్రశ్నించాడు ఆదుర్దాగా.

ఇర్ర తడుముకుంటూ మల్లికార్జునరావు పిలిచే కోణంలోంచి బయటకి వచ్చాడు.

గురిచూసి కాలాలని కొట్టలేదు. ధ్వని వస్తున్న వేపుకి శబ్దవేధి వేసినట్టు చీకట్లోకి ఇక్కడ విసిరేసాను. అంతే! అయినా నీ దురదృష్టం చూడు మరి! ఇంతకీ గట్టి దెబ్బ తగిలిందా?"

"మెల్లగా అడుగుతున్నావా? మూడు గోళ్ళ మెరా వాచిపోయింది!" అన్నాడు మల్లికార్జునరావు మిత్రుడికి తలను చూపెడుతూ.

"పాపం!" అని సానుభూతి చూపి శాస్త్రి కాసేపు ఆగాడు. వేరొక్క ఎలాగైనా మల్లిక్ మీదికే తోసెయ్యొచ్చు బాధ్యుంటుందని తలపోసి ఇలా అన్నాడు: "తెల్లారేటప్పటి నుంచి ప్రొద్దుటే ఆ కేక తేలిట్రా?"

ఈ మాట ఆయుధంలా పని చేసింది. మల్లికార్జునరావు నిప్పు తొక్కిన మండిపోయాడు. "ఓరీ! ఇందాకట్నుంచి నీ నాటకం గమనిస్తున్నా. ధ్వని, అరుపు, కేకలు అంటున్నావేమిటి? మల్లి... మాటలు ఉపయోగించావంటే నీ నాలిక ... కలు కోస్తాను. ఏమనుకున్నావో!" అన్నాడు ప్రళయ కాలరుద్రుడి పోజులో.

శాస్త్రి తికమక పడిపోయాడు. ఆ అరుపుకి మరి ఎలాంటి నామకరణం చేయాలో అతడికి తెలీలేదు. "మరయితే నిన్ను లేపే ఆ ధ్వ......అదే......

"పెద్ద శాస్త్రకారుల్లో చేస్తున్నా కొంటే?" అని అడిగాడు.

వాడి అమాయకత్వం చూసి మల్లికార్జున రావు కోపం హరించుకుపోయింది. ఐన్‌స్టీన్ సైన్సు సూత్రాలు కొత్తవాటికి కూడికలు చెప్పే పద్ధతిలో



అన్నాడు: "ఏమిటని అడుగుతావేమిటోయ్ బడుద్ధాయ్! ఆమాత్రం తెలుసుకోలేవూ! పాటోయ్, పాట. పాట సాధన చేస్తున్నాను. కంఠం బాగా తిరగడంకోసం చెప్పేటి కుండని పట్టుకొని ఆలాపన ప్రాక్టీసు చేస్తున్నాను" లోలోపలే స్వగతంగా అనుకున్నాడు: "కొంతవి కింతే! ఏమాత్రం [illegible]. సంగీతజ్ఞానమసలే వుండదు. పాట పాడినా పాట అని గ్రహించుకోలేరు!"

మంచంమీద కూర్చొని బాబ్జీ ఆశ్చర్యంగా "అయితే నువ్వు ఇప్పుడు పాట పాడావా?" అనడిగాడు.

"అవును. పాట. గాత్రం. కోకిల్ అని కూడా అంటారు" అన్నాడు మల్లికార్జునం మిత్రుడికి సంగీతజ్ఞానం కలిగించాలని దీక్ష వహించినవాడై. ఏదైనా విషయం గురించి తెలుసుకుంటున్నప్పుడు దాన్ని గురించి సంపూర్ణజ్ఞానం కలిగించుకోవాలి అనేది అభిప్రాయం.

"ఇంత ప్రొద్దుటే పాడటమెందుకురా?" అడిగాడు అజ్ఞాని బాబ్జీ.

"సాధన చేస్తున్నానురా! కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు కదా!"

"కేకలతో పాడాలనుకుంటున్నావేమిటి?"

"అంతకంటె గొప్పవనే చేయదలచుకుంటున్నానోయ్!"

"ఏమిటది?"

"హృదయాన్ని కరిగించేయాలి. రాతిలాగుండే

